

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఎన్నికల అధికారులు, సిబ్బంది



పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది

# పోలింగ్ నేడే..

- అసెంబ్లీ ఎన్నికలకు జిల్లాలో సర్వం సిద్ధం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..
- పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- విధుల్లో 3,695 మంది అధికారులు, సిబ్బంది 2వేల మంది పోలీసులతో బందోబస్తు
- మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో 539 కేంద్రాలు




పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది

మహబూబాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికలకు వేళ అయింది. గురువారం ఉదయం7 గంటలకు పోలింగ్ ప్రక్రి య ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నది. జిల్లా యంత్రాంగం ఇప్ప టికే ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల పరిధిలో 539 పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేశారు. రెండు నియోజకవర్గాల పరిధిలో 4,72,606 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోనున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో 256 పోలింగ్ కేంద్రాల్లో 2,19,264 మంది ఉండగా, వీరిలో పురుషులు 1,08,210, స్త్రీలు 111046, ఇతరులు 8, మహబూబాబాద్ ని యోజకవర్గంలో 283పోలింగ్ కేంద్రాల్లో 2,53,342 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురు షులు 1,24,849, స్త్రీలు 1,28,456, ఇతరులు 37 మంది ఉన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల విధుల కోసం 3,695 మంది సిబ్బంది నియమించారు. రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశా రు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల వారీగా సిబ్బంది ఎన్నికల సామగ్రితో బయలుదేరి వెళ్లారు. గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవ ర్గాల పరిధిలో 65సెక్టార్లు, 105 రూ ట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో సెక్టార్‌కు ఒక అధికారిని నియమించారు. ఒక్కో పోలింగ్ కేంద్రం లో ఒక ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసై డింగ్ అధికారి, ముగ్గురు సిబ్బంది ఉంటా రు. వీటితోపాటు మైక్రో అబ్జర్వర్, వీడియోగ్రాఫర్ ఇద్దరిలో ఒకరు ఉండేవి ధంగా ఏర్పాట్లు చేశారు. ఈ సారి కొత్తగా సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశా రు. పోలింగ్ ప్రక్రియ కోసం బ్యాలెట్ యూనిట్లు 673, కంట్రోల్ యూనిట్లు 673, వీవీ ప్యాట్స్ 754 ఉన్నాయి. వీటిని 539 పోలిం గ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది తీసుకెళ్లారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు అధికా రులు, సిబ్బంది ఈవీఎంలతో తరలివెళ్లారు. గురువా రం ఉదయం 7 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. రెండు నియోజకవర్గాల పరి ధిలో 4,72,606 మంది ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకోనున్నారు. కాగా, మహబూబాబాద్ నియోజక వర్గానికి సంబంధించి ఈవీఎం లు, వీవీప్యాట్స్‌ను తెలం గాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నుంచి తరలించారు. డోర్నక ల్ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ను మరిపెడలోని సె యింట్ అగస్టీన్ పాఠశాలలో అధికారులు, సిబ్బందికి పంపిణీ చేశారు. వీరంతా బుధవారం సాయంత్రానికే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. గురువారం ఉదయం 5.30 గంటల నుంచి 7గంటల వరకు మాక్ పోలింగ్, 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

జిల్లాలో పోలింగ్ ప్రక్రియకు జిల్లా ఎన్నికల అధికారులు సర్వంసిద్ధం చేశారు. జిల్లాలో 539 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కోసం మౌలిక వసతులు కల్పించారు. విద్యుత్, తాగు నీరు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, ఓటర్లకు ఎండతగల కుం డా టెంట్లు, షామియానాలు, కుర్చీలు ఉంచారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్‌చైర్స్‌ను ఏర్పాటు చేశారు. వీల్ చైర్స్ నేరుగా పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేవిధంగా ర్యాంపులు ఏర్పాటు చేశారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ కేంద్రాల్లో ఒక్కో కేంద్రంలో మహిళా ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఉన్న సమ స్యాత్మక కేంద్రాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

## 4 మండలాల్లో 4 గంటల వరకే..

జిల్లాలో కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల మండ లాలు మినహాయిస్తే మిగతా అన్ని మండలాల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. కొత్తగూడ, గంగారం మండలాల పరిధిలోని గ్రామాలతోపాటు ఏజెన్సీ ప్రాంతా ల్లోని మండలాల పరిధిలో సాయంత్రం 4 గంటల వరకే ఎన్నికల సంఘం పోలింగ్‌కు అనుమతి ఇచ్చింది.




మహబూబాబాద్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళా ఆదర్శ పోలింగ్ కేంద్రం



పోలింగ్ కేంద్రంలో అధికారులు, సిబ్బంది

## తినే అన్నంలో మన్ను పోసుకోవద్దు



నెల్లికుదురు : సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు, రైతు బంధు కింద పెట్టు బడి సాయం ఇస్తుండు. వీటిని కాదని కాంగ్రెస్‌కు, బీజేపీకి ఓటేస్తే తినే అన్నంలో మన్ను పోసుకున్నట్లే అవు తుంది. గత ప్రభు త్వాల హయాంలో కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. రాత్రిపూట పొలం కాడ కావలి పడుకొని పొలాలు తడిపేటోళ్లం. మా గ్రామంలో చాలా మంది రాత్రి కరెంటు వేయడా నికి పోయి కరెంటు షాక్‌తో మరణిం చారు. ఆ కాలంలో పొలం సాగు చేయలంటే కత్తిమీద సాములా ఉండేది. ఇప్పుడైతే వానా మారింది. ఎప్పుడు తీరిక ఉంటే అప్పుడు పొయ్యి కరెంట్ పెట్టి నీళ్లు పారిస్తున్నం. ఈ పదేళ్లలో కరెంటు విష యంలో పెద్ద కష్టమేమీ రాలె. కానీ, కాంగ్రెస్ నాయకులు మేమొస్తే 3 గంటల కరెంట్ ఇస్తం అంటాండ్లు. ఇక్కడ సీఎం కేసీఆర్ 24 గంటల ఇస్తున్నడు. వీళ్లేమో 3 గంటల కరెంట్ అంటే జనం నవ్వుతాండ్లు.

– గుండెబోయిన ఐలయ్య, రైతు, నెల్లికుదురు



## 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకొనే స్థోమత లేదు

నెల్లికుదురు: 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని 3 గంటల కరెంటుతో పొలానికి నీరు పారిస్తే సరిపోతుందని రేవంత్‌రెడ్డి అన్నడు. రైతులకు ఉచితంగా ముందు 10 హెచ్‌పీ మోటర్లు కొని స్తాడా? 3హెచ్‌పీ మోటరుతో నా రెండు ఎకరాల పొలానికి మంచిగ నీళ్లు పారిస్తున్న. కేసీఆర్ ప్రభుత్వంల ఎలాంటి లేకుండా పంటలు పండిస్తున్నం. రైతుబంధు పైసలు పడు తున్నయి. ఇప్పుడిప్పుడే రైతులు బాగుపడుతున్నరు. ఇప్పుడు 10హెచ్‌పీ మోటరు పెట్టుకోవాలంటే పైసలు ఎక్క న్నుంచి తేవాలె. మళ్లా కాంగ్రెసోళ్లను నమ్మి లేనిపోని ఇబ్బం దులను కొని తెచ్చుకోలేం. కేసీఆర్ ప్రభుత్వం మాకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నది.

– మొగులగాని నర్సయ్య, రైతు, రామన్నగూడెం